## జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి



**నెల్లూరు,జులై12 ప్రభాతవార్త-విద్య** జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎండీ పిసి.కృష్ణమోహన్‌లు శు క్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్, ఎండీలు కలెక్టర్‌ను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతోపాటూ అరుదైన జాతి మొక్కలను అందించి ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లాలో విజయా డెయిరీ స్థితిగతులు, పాలసేకరణ, పాలసొసైటీలు , తదితర అంశాలను వారు కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో డెయిరీ సిబ్బంది వెంకటేశ్వర్లు, శివయ్య,శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిచే విద్యాసామాగ్రి కిట్లు పంపిణీ



**ముత్తుకూరు, జులై 12, ప్రభాతవార్త** ప్రజాప్రతినిధులు గిరిజన అభ్యున్నతికి కృషి చేయాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ముత్తుమూరు ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యాసామాగ్రి కిట్లు పంపిణీ చేసి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. స్కూళ్లల్లో డ్రాపౌట్స్ విద్యార్థుల్లో ఎక్కువ శాతం మంది గిరిజనులే ఉన్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని కోరారు. ప్రజాప్రతినిధులు గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆకాంక్షించారు. పిపిగూడూరు మండలం, మల్లిఖార్జునపురం, ముత్తుకూరు మండలం, పైనాపురం చిన్నసంగాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల్లో గిరిజనులు పేదరికంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్వేపల్లి నియోజకవర్గంలో పెత్తనం చేసిన పెద్దమనుషులు గిరిజన నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. దీనిపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తానని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. ఈదూరు ఈశ్వరమ్మ అప్పట్లో ఐదు ఎకరాల స్థలం ఇవ్వడం గొప్పవిషయమం అని ప్రశంసించారు. స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చిన కోచ్ శరత్‌ను సోమిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్‌మోహన్‌రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జునయాదవ్, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, ఈదూరు రామ్‌మోహన్‌రెడ్డి, అక్కయ్యగారి ఏడుకొండలు, పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షఫీఅల్లా, అలిముత్తు, కొత్తపల్లి రమేష్ శర్మ, జనసేన సర్వేపల్లి నాయకులు బి.సురేష్‌నాయుడు, బీజేపీ నాయకులు కాకుటూరి రవీంద్రరెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, ఎంఈఓ మధుసూదన్, పల్లంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శ్యామ్, కాంతారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమమైనింగ్ ప్రాంతాలు పరిశీలన



**సైదాపురం, జులై 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణం గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూము ల్లో అక్రమ మైనింగ్ నిర్వహించిన ప్రాంతాలను జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు చాగణం గ్రామ పరిధిలో కోట్ల రూపాయలుపైనే తెల్లరాయి, ఇతర ఖనిజ సంపదను అక్రమంగా నిర్వహించి దోచేశారని, దీనిపై విచారణ చేయాలని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ కుమార్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఈ మధ్య కాలంలో కలిసి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం ప్రభుత్వ భూముల్లో జరిగిన అక్రమ మైనింగ్ ప్రాంతాలను శ్రీనివాస్ కుమార్ పరిశీలించారు. ఆయన వెంట విజిలెన్స్ ఆర్ఐలు వెంకట ప్రసాద్, సింగ్ తదితరులు ఉన్నారు.

## తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రక్షణ పొందాలి



**కావలి, జులై 12 ప్రభాతవార్త** ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రక్షణ పొందాలని కావలి లోక్‌అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి శోభ తెలిపారు. కావలి న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో హెల్మెట్ ధారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.హెల్మెట్ ధరించడం ప్రాణాపాయం వుండదన్నారు. హెల్మెంట్ ధరించకపోవడం నేరమని మోటార్ వాహనాల చట్టం ప్రకారం అపరాద రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఈ.సుధాకర్‌రావు, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పరుసు రామన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, కార్యదర్శి జయప్రకాష్, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు కలిసి ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు.

## తెలంగాణా వాసుల్ని మైమరిపించిన సంయుక్త నృత్య నిలయం చిన్నారులు



**కావలి రూరల్, జులై 12 ప్రభాతవార్త** తెలంగాణా సారస్వత పరిషత్తు నందు మనం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా కావలి సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆధర్యంలో ఆమె శిష్యులు 16 మంది చిన్నారులు చేసిన శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ప్రదర్శన తెలంగాణా వాసులను మైమరిపించింది. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, ప్రముఖ సినీ హీరో సుమన్‌లు చిన్నారులను అభినందించి మాట్లాడారు. మనం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా నృత్య ప్రదర్శనలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషంగా వుందన్నారు. వీటిలో శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ఎంతో కమనీయంగా, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. రవీంద్ర భారతి మెయిన్ హాలులో శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. నాట్య గురువు గంగపట్నం లిఖితను ప్రత్యేకంగా అభినందించి పద్మ ప్రతిభా పురస్కారం అందజేసి చిన్నారులను అభినందించారు. గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తమకు హైదరాబాద్‌లో అవకాశం కల్పించిన మనం ఫౌండేషన్ ఫౌండర్ అడ్వకేట్ చక్రవర్తికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, చిన్నారులు పాల్గొన్నారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## రైల్వే ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, జులై 12, ప్రభాతవార్త** రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం స్థానిక నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. మృతుడికి సుమారు 60 ఏళ్ల వయసు ఉంటుందని, బ్లూ కలర్ లుంగీ, పింక్ కలర్ చొక్కా ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న నెల్లూరు రైల్వే ఎస్ఐ మాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు. మరో ప్రమాదంలో నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొనడంతో సుమారు 50 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి తీవ్ర గాయాలపాలైనాడు. విషయం తెలుసుకున్న నెల్లూరు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

## బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధం





**నెల్లూరు టౌన్, జులై 12, ప్రభాతవార్త** రాష్ట్ర పండుగగా అధికారికంగా గుర్తింపు పొందిన నెల్లూరు నగరంలోని బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగ ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న దృష్ట్యా మీడియా సూచనలను తప్పకుండా పాటిస్తాం నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బారాషాహీద్ దర్గాలో రొట్టెల పండుగ ఏర్పాట్లను వివిధశాఖల అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, బారాషహీద్ దర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాదర్ భాషా తదితరులతో కలిసి ఆయన బారాషహీద్ దర్గా, స్వర్ణాల చెరువు ఘాట్‌లను, పండుగకు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. బారాషాహీద్ దర్గాలో నెల్లూరు గ్రామీణంలో ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానని, అధికార పార్టీ ఎమ్మెల్యే అయిన తరువాత ఇది తొలి ఆధ్యాత్మిక పండుగని, అందుకే అధికారుల, ముస్లింమత పెద్దల, దర్గా కమిటీ సభ్యుల సూచనలు, సహాయ, సహకారాలతో రొట్టెల పండుగను విజయవంతం చేసేందుకు ముందుకు సాగుతానని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, రొట్టెల పండు గకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని, ఈ ఏర్పాట్లు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. గత 35 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి ఖాదర్ భాషా, కేవీ సుబ్బారెడ్డి నాయకత్వంలో ప్రజా జీవితంలో పనిచేశారని, ఆ తరువాత ఆనం వివేకానందరెడ్డి నాయకత్వంలో ప్రజా జీవితంలో పని చేశారని, అలాంటి వ్యక్తి బారాషాహీద్ దర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ కావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. బారాషాహీద్‌ల ఆశీస్సులు ఉంటేనే ఈ బారాషాహీద్ దర్గాకి చైర్మన్ కాగలరని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓ దినపత్రిక బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు అనేక సూచనలు చేసిందని, ఇవి అద్భుతమైన సూచనలని, మీడియా సూచనలు, సలహాలు తప్పకుండా పాటిస్తామని అన్నారు. ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు సయ్యద్ షమీ హుస్సేనీ, షంషుద్దీన్, పఠాన్ సాబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్‌లో సమగ్ర నివేదికల సిద్ధం చేయండి



### రామానాయుడు పర్యటనకు ఏర్పాటు చేయండి

నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త - వైద్యం సోమశిల, కండలేరు జలాశయాలు, తెలుగు గంగ ప్రాజెక్టుల స్థితిగతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పూర్తి స్థాయిలో నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ నెల 14వ తేదిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లాకు విచ్చేస్తున్నందున మంత్రి పర్యటన ఏర్పాట్లపై శుక్రవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్ష నిర్వహించారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు,మొదలు పెట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి స్థాయిలో నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే తెలుగు గంగ ప్రాజెక్టులో చేపట్టాల్సిన పనులపై కూడా సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. మంత్రి పర్యటనకు సంబంధించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో సోమశిల ప్రాజెక్టు ఎస్ఈబివి వెంకటరమణారెడ్డి జలవనరుల శాఖ ఎస్ఈ కృష్ణమోహన్ కండలేరు జలాశయ ఎస్ఈవెంకటరమణాంరెడ్డి పాల్గొన్నారు.

## రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళికబద్ధంగా చేపట్టండి :ఏడిసి



**నెల్లూరు కార్పొరేషన్,జులై 12,ప్రభాతవార్త:** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు బానా షాహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళి కబద్ధంగా చేపట్టాలని నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులను అదనపు కమిషనర్ శర్మద సూచించారు.రొట్టెల నండుగ నిర్వాహణ పై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శర్మద మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు పండుగ జరిగే దర్గా ప్రాంగణంలో మంచినీటి సదుపాయం,హై మాక్స్ విద్యుత్ లైట్లు,తాత్కాలిక అంతర్గత దారుల నిర్మాణం ,పారిశుద్య నిర్వహణ,బ్లీచింగ్ ,సున్నం, మొబైల్ టాయిలెట్లు,బయో టాయిలెట్లు,రిసెప్షన్ సెంటర్ ఎర్పాటు,సి.సి కెమరాలు,పార్కింగ్ ఏర్పాట్లు,మైక్ అనౌన్స్‌మెంట్,ఘాట్ ప్రాంతంలో షవర్ల ఎర్పాటు,దుకాణాల మార్కింగ్,రూట్ మ్యాప్ ల ప్రదర్శన,బారికేడ్ల నిర్మాణం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రొట్టెల పండుగ నిర్వహణలో గత ఏడాది జరిగిన లోపాలను గుర్తించి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.దర్గా కమిటీ ప్రతినిధులను సమన్వయం చేసుకుని అన్ని సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్,ఈ.ఈ. సంజయ్,సిటీ ప్లానర్ దేవీ కుమారీ,మేనేజర్ ఇనాయతు _ల్లా, శానిటేషన్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## టన్నుల కొద్ది చికెన్ వేస్టు పట్టుకున్న పోలీసులు



సంగం జులై 12 ప్రభాతవార్త సంగం మం డలం అరవపాళెం వద్ద పెద్దఎత్తున చికెన్ వేస్టు తీసుకొని వస్తున్న లారీని ఎస్ఐ నాగార్జు నరెడ్డి పట్టుకున్నారు.వెంటనే ఈ సమాచా రాన్ని మత్యశాఖ అధికారులకు తెలియజేసి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.నిత్యం వందల కొద్ది చికెన్ వేస్టు ఇతర రాష్ట్రా ల నుండి సంగం, అలాగే బుచ్చిరెడ్డిపాళెం మండలాలకు వస్తున్నాయి. ఈరెండు మండలాల పోలీసులు, మత్యశాఖ అధికారులు కొరడా ఝుళిపిస్తే చికెన్ వేస్టు తీసుకొని వచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నవారి ఆట కట్టించవచ్చునని ప్రజలు కోరుతున్నారు.

## అంకమ్మతల్లి గ్రామోత్సవంలో ఎద్దుల బండ్లు ఊరేగింపు



**వింజమూరు, జులై12, ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలోని గ్రామ దేవత శ్రీఅంకాలమ్మతల్లి గ్రామోత్సవంలో భాగంగా 5వ రోజు గరుడసేవ నిర్వహించారు. ఉభయదాతలుగా ఏలేశం ఉదయభాస్కర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ముందుగా అమ్మవారికి పూజాసామాగ్రిని అందజేసి బాణాసంచా , మంగళవాయిధ్యాల మధ్య అమ్మవారి ఆలయానికి పొంగళ్ళు తీసుకెళ్ళారు. ఏలేశం జనార్ధన్‌రెడ్డి అంకమ్మతల్లికి ఎద్దుల బండ్లను సర్వాంగసుందరంగా అలంకరించి తప్పెట్ల మోతల మధ్య ఊరేగించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లంపాడు సర్పంచ్ కృష్ణారెడ్డి-రాజేశ్వరి దంపతులు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి ఏలేశం నరోత్తమరెడ్డి, రాయపురెడ్డి రమణారెడ్డి, దాట్ల విజయభాస్కర్‌రెడ్డి, తేజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలి



**కావలి రూరల్, జులై 12 ప్రభాతవార్త** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని,అంతేకాకుండా మీ ప్రాంతానికి, మీ కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావడం జరుగుతుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. కావలి పుల్లారెడ్డినగర్‌లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల స్వాగతోత్సవ కార్యక్రమం కళాశాల డైరెక్టర్ కోట సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలకు వశిష్ట అని పేరు పెట్టడం చాలా సంతోషంగా వుందన్నారు. వశిష్టుడు అంటే మనం ఎంతో భక్తిశ్రద్దలతో పూజించే శ్రీరాముడుకి విద్య నేర్పిన గురువు అని తెలిపారు. వశిష్టుడు పేరు మీద వున్న ఈ కళాశాలలో విద్యార్థులు శ్రద్దగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.శ్రీ వశిష్ట పేరు పెట్టడమే కాకుండా కళాశాల స్థాపించిన అనతి కాలంలోనే ఎన్నో అత్యుత్తమైన రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తూ కళాశాలను ముందుకు తీసుకెళ్తున్న కళాశాల డైరెక్టర్ కోట సురేంద్రరెడ్డిని అభినందించారు. విద్యార్థులు ఈ ఐదు సంవత్సరాలు కష్టపడి చదివితే మిగిలిన 50 సంవత్సరాలు ఎంతో సుఖంగా జీవిస్తారన్నారు. దేనినైనా సాధించగలమన్న నమ్మకం కలిగిన నాడు దేనినైనా సాధించగలరన్నారు. విద్యార్థులకు ఈర్ష వుండకూడదని ఏకాగ్రతతో చదుకోవాలని పిలుపునిచ్చారు. చెడ్డ వాళ్లతో తిరిగితే చెడ్డవారిగానే వుంటారని మంచి వారితో తిరిగితే మంచి వారిగా వుంటారన్నారు. మనలోని లోపాలను వేలు ఎత్తి చూపే వారు మన పక్కన వున్నంతకాలం మనం ఉన్నతమైన శిఖరానికి చేరుకుంటామన్నారు. మీ జీవితాలు ముత్యాలుగా వుండాలంటే మంచి వ్యక్తుల సాన్నిహిత్యాన్ని ఎంచుకోవాలన్నారు. విద్యార్ది దశలో ఇంటర్మీడియట్ ఎంతో ముఖ్యమైనదని ఈ దశలోనే జీవితం కోసం కలలు కని ఆ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, టిడిపి లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, టిడిపి పట్టణ అధ్యక్షురాలు షేక్ అర్షియాబేగం, కళాశాల ప్రిన్సిపాల్ అల్తాఫ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

## పునాదుల్లో పేదల ఇళ్లు



**మనుబోలు, జులై 12, ప్రభాతవార్త :** గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన హౌసింగ్ బోర్డు పక్కా గృహాలు పునాదుల్లో వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఇళ్లు, కోట్ల నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. మండలంలో ఇంచుమించు 29 లేఅవుట్లు ఈ పథకంలో స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని బండేపల్లి మండలంలో నవరత్నాలు పేదలందరికి ఇళ్లు వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి. సుమారు 40 గృహాలు పునాదులతో దర్శనమిస్తున్నాయి. 26-09-2022 సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇక్కడ మూడు శిలాఫలకాలు పేదల ఇళ్ల కోసం నిధులు కేటాయించారు. వాటిలో సిమెంటు రోడ్లు, సైడు కాలువలు, ఇళ్ల నిర్మాణం శిలాఫలకాలు పక్కన పునాదులతో దర్శనమిస్తున్న ఇళ్లు అప్పటి ప్రభుత్వ వైఖరికి గుర్తుగా మిగిలిపోయాయి. ఫలితంగా ఇవి పూర్తి కాక పేదలు పక్కనే గుడిసెలు వేసుకుని విలవిల్లాడుతున్నారు. అంతర్గత సిమెంటు రోడ్డుకు రూ.70లక్షలు, సైడు కాలువకు రూ.52లక్షలు, ఇంటికి రూ.15.52లక్షలు గోవర్ధన్‌రెడ్డి మంజూరు చేయించారు. అధికారంలో మూడు సంవత్సరాలు ఉన్న వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తి చేయడంలో విఫలమైందని విమర్శలు ఉన్నాయి. ఒక్కో ఇంటికి రూ.1.80లక్షలు మంజూరు చేశారు. ప్రైవేటు కాంట్రాక్టర్ అర్ధాంతరంగా ఇళ్ల నిర్మాణం ఆపివేసి పరారయ్యాడు. లబ్దిదారుల అకౌంట్లలో డబ్బులు మింగేసి బండేపల్లి వైపు కన్నుత్తి చూడకుండా తిరుగుతున్నారని లబ్దిదారులు లబోదిబో మంటున్నారు. ఈఇళ్ల నిర్మాణం పెద్ద స్కామ్ జరిగిందని, ఇసుక, సిమెంటు, కమ్మి, నగదు కాంట్రాక్టర్ నొక్కేశాడని, ఆ కాంట్రాక్టర్ వద్ద రికవరి చేసి ఇళ్లు నిర్మించాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కౌల రైతులు సాగు ధృవీకరణ పత్రాలు పొందాలి



**సైదాపురం, జులై 12, ప్రభాతవార్త :** మండలంలోని కౌలు రైతుల సాగు ధృవీకరణ పత్రాలు ఖచ్చితంగా పొందాలని మండల వ్యవసాయశాఖాధికారిణి పచ్చా హైమావతి తెలిపారు. సైదాపురంలోని రైతు సేవ కేంద్రం నందు కౌలు రైతుల కార్డులపై రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో కూడా సీసీఆర్‌సీ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సీసీఆర్సీ కార్డు కలిగిన ప్రతి రైతుకు క్రాప్ ఇన్సురెన్స్, అన్నదాత సుఖీభవ పథకం, అలాగే రైతులకు బ్యాంకుల వద్ద లోన్లు కూడా వర్తిస్తుందని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరూ సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని కౌలు రైతులకు సూచించారు. స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద వీఆర్వోలను సంప్రదించి మీ యొక్క సర్వే నెంబరు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలను ఇచ్చి కౌలు రైతుల కార్డులను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజశేఖర్‌రాజు, కేపీ రాజు, వెంకటేశ్వర్లునాయుడు, పెద్ద మునిరత్నం నాయుడు, వీఏఏ పుష్ప, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**సైదాపురం, జులై 12, ప్రభాతవార్త :** సైదాపురం పరిధిలోని కైవల్యనది ప్రాంతం నుంచి గురువారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సైదాపురం ఎస్సై విజయ్‌కుమార్ పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టిన పంచాయతీ అధికారులు



**ఉదయగిరి, జులై 12, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని పలు ప్రాంతాలలో దోమల నివారణ కొరకు పాగింగ్ యంత్రాన్ని ఉపయోగించి నివారణ చర్యలు చేపట్టినట్లు ఇంచార్జ్ ఉదయగిరి పంచాయతీ కీర్యదర్శి షేక్ కరిముల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రాబోయే సీజన్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఒరిగిలో కొన్ని ప్రాంతాలలో వీధులలో మురికి నీరు లేకుండా జాగ్రత్త వహించాల్సిందిగా ప్రజలకు సూచనలు చేశామని మురుగు ఉన్న ప్రాంతంలో బ్లీచింగ్ చెల్లించి వాకింగ్ యంత్రాలతో పొగను ఉపయోగించి దోమల నివారణకు చర్యలు చేపట్టమని తెలిపారు. దోమల లార్వా పెరగకుండా ప్రజలు కూడా తగిన చర్యలు చేపట్టి తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అనారోగ్యాల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి పంచాయతీ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల విద్యార్ధులకు కిట్స్ పంపిణి



**చేజర్ల జులై 12 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్ల జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం విద్యాకానుక కింద అందజేసిన కిట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, సొసైటీ అధ్యక్షులు బోదళ్ళ వీరరాఘవరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరైపాఠశా ల ప్రధా నోపాధ్యాయురాలు హైమావతితో కలిసి కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో ఉన్న విద్యా ర్ధులందరికి కిట్స్‌లో రెండు జతల, దుస్తులు, బెల్ట్ అందజేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు విద్యార్ధులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెంలో వీధిలైట్లుకు మరమ్మత్తులు

**వలేటివారిపాలెం జులై 12, ప్రభాతవార్త :** మండలంలోని పోలినేనిపాలెంలో వీధిలైట్లుకు శుక్రవారం మరమ్మత్తులు చేపట్టారు. సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంతో స్థానిక నేత అనుమోలు సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ గ్రామంలో ఇటీవల వర్షాల సందర్భంగా పలు స్థంబాలకు గల వీధిలైట్లు మరమ్మత్తులకు గురైనవి. దీంతో ప్రజల రాకపోకలకు రాత్రిళ్ల ఇబ్బందిగా ఉంది. ఇందుకు స్పందించిన సర్పంచ్ అమరేశ్వరి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందిత అధికారులకు సూచించారు. దీంతో సుబ్బారావు పర్యవేక్షణలో కార్యదర్శి వెంకటేశ్వర్లు గ్రామంలోని స్థంబాలకు వీధిలైట్లు అమర్చారు.

## కౌలురైతులకు సాగు పత్రాలు అందచేయండి

**వలేటివారిపాలెం జులై 12, ప్రభాతవార్త :** అర్హులైన కౌలు రైతులందరికి (సీసీఎల్ఆర్‌సీ కార్డులు) పంటసాగుహక్కు పత్రాలును అందచేయాలని స్థానిక తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలపరిషత్ ప్రాంగణంలో వీఆర్‌వోలు మరియు వ్యవసాయ మరియు ఉద్యానవనశాఖల సహాయకుల సమావేశం జరిగింది. మండల వ్యవసాయాధికారి హేమంత్ భరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో తహసిల్దార్ ముఖ్య అతిధిగాపాల్గొని ప్రసంగించారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు అందిస్తున్న పథకాలు, రాయితీలును వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అన్ని రైతు సేవాకేంద్రాలలో కౌలు రైతులుకు సాగు హక్కు పత్రాలపై అవగాహనసదస్సులు నిర్వహించాలని పలువురు రైతులకు అధికారులుకు సూచించారు. వ్యవసాయాధికారి కుమార్ మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటలబీమా తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్‌తోపాటు పలువురు వీఆర్వోలు, వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆశిక్ అలీ ఖాన్



**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు ప్రాంతంలో ఉన్న ఖాదర్ నవాజ్ ఖాన్ ఈద్గా వద్ద కోటంరెడ్డి సోదరుల చిత్రపటానికి ముస్లిం సోదరులు ఖాదర నవాజ్ ఖాన్ ఈద్గా సభ్యులు పాలాభిషేకం చేశారు. ఖాదర్ నవాజ్ ఖాన్ ఈద్గా సభ్యులు ఆషిక్ అలీ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా అన్ని తానై వారికి అండగా ఉండే ఏకైక నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ముస్లిం మైనారిటీలకు కొత్తూరు ప్రాంతంలో ఈద్గా స్థలాని దాదాపు 40 సంవత్సరాల నుండి మైనార్టీలు నమాజులు చదివేందుకు ఉపయోగిస్తున్నారని అయితే అప్పటి అధికార పార్టీ నాయకులు ఈద్గా స్థలాన్ని వారి సొంత లాభం కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు దుర్మార్గమైన చర్య చేపట్టారని మైనారిటీలు అందరినీ మోసం చేసే విధంగా దుర్మార్గమైన చర్య చేపట్టారని తెలిపారు. అయితే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మైనారిటీలకు అండగా నిలబడి అధికారులతో మాట్లాడి మైనారిటీలు నమాజ్ చదువుకునేందుకు స్థలాన్ని మైనార్టీలకు అందే విధంగా అండగా నిలబడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి మైనారిటీ నేతలు అంతా పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీలు టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు ఆషిక్, జమీర్, బషీర్, షఫీ, కరిముల్లా, జున్న, మునీర్, ఖాదర్, రెహమాన్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త – వైద్యం :** శనివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 వరకు మరమ్మతుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాని నిలిపి వేస్తున్నట్లు నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 ఎంజి నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని సుజాతమ్మ కాలనీ, జేవిఆర్ కాలనీ, ఆదర్శ్ నగర్, బషీర్ నగర్, ఎల్ఐసి ఆఫీస్, జడ్జి బంగ్లా, బెజవాడ ఓబులరెడ్డి నగర్, బ్రహ్మానంద పురం, నీలగిరి సంగం, కెవిఆర్ పెట్రోల్ బంక్, బట్వాడి పాలెం, భారసాహిద్ దర్గా, అంబేద్కర్ నగర్ 33/11 తెలుగుగంగ సబ్ స్టేషన్ పరిధిలోని వెంగళరావు నగర్ ఎం అండ్ బి, సి ల పరిసర ప్రాంతాలు 33/11 ఇరుకాలమ్మ సబ్ స్టేషన్ నందు కొత్త 33 కెవి ఫీడర్ పనులు నిమిత్తం రాజా గారి వీధి, పల్లె మిట్ట, చెముండి వారితోట, శాంతి నగర్, బట్వాడి పాలెం సెంటర్ 33/11 ఎం.జి నగర్ సబ్ స్టేషన్‌లోని దర్గా మిట్ట పోస్ట్ ఆఫీస్, ఎంజిబి మాల్ ఎదురు 33/11 సరస్వతీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని సరస్వతి నగర్, రాంనగర్, కొండాయపాలెం గేట్, టెక్కే మిట్ట, క్రాంతి నగర్ పరిసర ప్రాంతాలు 33/11 కెవిబివి నగర్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మాగుంట లేఔట్, లెక్చరర్స్ కాలనీ, కింగ్స్ కోర్ట్ రెవెన్యూ, రవీంద్ర నగర్, వనంతోపు, ఉమా రెడ్డి గుంట తదితర ప్రాంతాలు ఏకే నగర్ సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా ఏపీ టూరిజం, విద్యుత్ భవన్, చంద్రమౌళి నగర్ (ఒకటి నుండి 13 వీధి వరకు), పోలీస్ కాలనీ, సింహపురి కాలనీ, పోస్టల్ కాలనీ తదితర ప్రాంతాలు, 33/11 కెవి వెంకటేశ్వర పురం సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల చేయు కారణంగా వెంకటేశ్వరపురం, గాంధీ గిరిజన కాలనీ టిడ్కో గృహ సముదాయం తదితర ప్రాంతాలు రైతు బజార్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల నిమిత్తం బోడిగాడితోట, శ్రీనివాస నగర్, సత్యనారాయణ పురం, లక్ష్మిపురం, వవేర్స్ కాలనీ, శెట్టిగుంట రెడ్డి ప్రాంతాలు రేబాల ఆసుపత్రి సబ్ స్టేషన్ పరిధిలో ఉస్మాన్సా హేబుపేట, ఎన్‌డిఆర్ లేఔట్, విజయగోపాలపురం రామ్మూర్తి నగర్ సబ్ స్టేషన్ పరిధిలో జేమ్స్ గార్డెన్, వెంకటరామాపురం ఆత్మకూరు బస్టాండ్ తదితర ప్రాంతాల్లో, హరనాథపురం సబ్ స్టేషన్ పరిధిలో హరనాథపురం, హరనాథపురం ఎక్స్‌టెన్షన్ ఏరియా తదితర ప్రాంతాలు, 33/11 కెవి ఇరుకాలమ్మ టెంపుల్ సబ్ స్టేషన్ పరిధిలో పరమేశ్వరి నగర్, సాయి కృష్ణ నగర్, శివగిరి కాలనీ, పొర్లు కట్ట, పుత్త ఎస్టేట్, 33/11 కెవి రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని మనుసిద్ధి నగర్, రంగనాథం సబ్ స్టేషన్ పరిధిలోని గోపురం వీధి, రంగనాయకుల పేట, బుజ్జమ్మ రేవు, ఉప్పరపాలెం, ఇసుక డొంక, గురుతోట, కపాడిపాలెం, సంతపేట, సండే మార్కెట్ ఫీడర్ పొగతోట, మంగలి వీధి, బృందావనము, సండే మార్కెట్, ట్రంక్ రోడ్ తదితర ప్రాంతాలు వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ వాదం పెంపొందేలా వంద అడుగుల జెండా !



**కావలి, జులై 12 ప్రభాతవార్త :** ప్రజల్లో జాతీయవాదం పెంపొందేలా వంద అడుగుల జాతీయ జెండాను ఆగస్టు 15 లోపు ఏర్పాటు చేస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ అన్న క్యాంటిన్ ఎదురుగా కూల్చివేసిన అమృత పథకం ఫైలాన్ స్థూప స్థలాన్ని శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి, ఆర్డీవోవి.కె.శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, కావలి తహశీల్దార్ నగేష్‌లతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎక్కడైతే అమృత పథకం ఫైలాన్ స్థూపాన్ని పైశాచికంగా ధ్వంసంచేశారో అక్కడే జాతీయ జెండాను నిలబెడతానని తెలిపారు. సొంత నిధులు వెచ్చించి ఈకార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## హనుమాన్ భక్త బృందం ర్యాలీ



**ఆత్మకూరు, జులై 12, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం హనుమాన్ భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. వారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు ఆత్మకూరు పట్టణంలోని బైపాస్‌రోడ్డులో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణం నుండి అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్ర ఇంజనీరింగ్‌కాలేజీ, ఎఎస్ఆర్ , ఎస్‌విఎస్ఆర్‌జెడి డిగ్రీ కళాశాలలకు వెళ్ళి విద్యార్థులను ఆహ్వానించారు. శోభాయాత్రలో పాల్గొనేవారు వారి ద్విచక్రవాహనాలను తీసుకురావాలని వారు కోరారు. గ్రామాల్లో కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని వారు కోరారు.

## రైతు బజారులో సరసమైన ధరలతో నాణ్యమైన సరుకులు



**కావలి, జులై 12 ప్రభాతవార్త** ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన సరుకుల్ని సరసమైన ధరలకు అందిస్తోందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని రైతుబజారులో శుక్రవారం సబ్సిడీపై ఇచ్చే నిత్యావసర సరుకుల కౌంటర్‌ను ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. రైతు బజారులోని ప్రతి షాపును ఆయన పరిశీలించారు. వ్యాపారస్తుల, రైతుల సాధక బాధల్ని ఆయన తెలుసుకున్నారు. రైతు బజారులో ఎమ్మెల్యే కావ్యకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బయట మార్కెట్ రేటు కంటే తక్కువకే ప్రభుత్వం కందిపప్పు, బియ్యం అందజేస్తుందన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇకపై తన ఇంటికి అవసరమైన కూరగాయలు కూడా రైతు బజారు నుండే కొనుగోలు చేస్తానని తెలిపారు.

**పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించిన షాపుల్ని తొలగించాలి....** కావలి పట్టణ నడిబొడ్డున వున్న రైతు బజారు, డిఎస్పీ కార్యాలయం ఎదుట పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించి కనీసం లోపలకు వెళ్లేందుకు దారిలేకుండా ఏర్పాటు చేసిన ప్రతి షాపును తొలగించాలని ఎమ్మెల్యే కావ్య అధికారులను ఆదేశించారు. షాపుల యాజమానులు జీవనభృతి కోల్పోకుండా మరో ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించి అడ్డంకులుగా మారిన షాపులను తొలగించాలన్నారు. అక్కడ పార్కింగ్ కల్పించాలన్నారు.

**సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించకపోతే ఎలా...** ఆహారం కొనుక్కొని వెళ్లే చోట అనారోగ్యకర పరిస్థితులు మంచిది కాదని వెంటనే రైతు బజారులోని సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించకపోతే ఎలా అని అధికారుల్ని ఎమ్మెల్యే కావ్య ప్రశ్నించారు. రైతు బజారులో గాలి బయటకు వెళ్లక ఇబ్బందికరంగా వుందన్నారు. గాలి బయటకు పంపే ఎగ్జాస్టర్స్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రైతు బజారులో దుమ్ము, బూజులు లేకుండా చూసుకోవాలన్నారు. రైతు బజారుకు రంగులు వేయాలన్నారు. వర్షపు నీరు నిల్వ వుండకుండా సరైన డ్రైనేజి ఏర్పాటు చేయాలన్నారు. ఈ రైతు బజారులోని టాయిలెట్స్ మొత్తం ఆధునీకరించాలని తెలిపారు. చెత్త వేసే స్థలంలో దానిపై మూత వుండేలా చూడాలన్నారు. రోజు చెత్త తరలించి పరిశుభ్రత వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, డిఎస్పీ వెంకట రమణ, తహశీల్దార్ నగేష్, రైతు బజారు ఈవో స్వరూపరాణి, బిజెపి రాష్ట్ర నేత కందుకూరి వెంకట సత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కన్వీనర్ సి.వి.సి.సత్యం, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, సమ్మను వెంకట సుబ్బయ్య, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, రైస్ మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్‌కి ధన్యావాదాలు-సీపీఎం

**వలేటివారిపాలెం/కందుకూరు జులై 12, ప్రభాతవార్త :** కందుకూరు సబ్ కలెక్టర్ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి అయిన విద్యాదరి ఐఎఎస్ కు సీపీఎం పట్టణ కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలియచేసింది. ఇటీవల పట్టణంలో నెలకొన్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేసినట్లు పేర్కొంది. ఇందుకు స్పందించిన అధికారులు కమీషనర్ కృష్ణారెడ్డి, పట్టణ ఎస్సై తదితరులు వెంటనే పారిశుధ్యం, మంచినీరు, ట్రాఫిక్ రద్దీ తదితర సమస్యల పరిష్కార చర్యలు చేపట్టారు. ఇందుకు కలెక్టర్ వెంటనే స్పందంచి పనులుప్రారంభానికి శ్రీకారం చుట్టినందుకు సబ్‌కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు. పనులు పూర్తియ్యేంత వరకు ఈ పట్టుదల కొనసాగాలని పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్‌తోపాటు పలువురు కోరారు.

## ఇంటి పన్ను వసూళ్ళలో మాజీ ఉద్యోగి చేతివాటం

**అల్లూరు, జులై 12 ప్రభాతవార్త :** ఇంటి పన్ను వసూళ్ళలో మాజీ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించిన సంఘటన ఆలస్యంగా అల్లూరు నగర పంచాయతీలోని నార్తుమోపూరులో చోటుచేసుకుంది. నార్తుమోపూరులో గతంలో ఇంటి పన్ను వసూలు చేస్తున్న జి.మహేష్ అనే వ్యక్తిని కొద్ది నెలల క్రిందట నగర పంచాయతీ వారు విధుల నుంచి తొలగించినా అతని వద్ద వున్న పాత ఇంటి పన్ను వసూలు రసీదుతో సుమారు 20 మంది దగ్గర ఇంటి పన్నులు వసూలు చేసి దొంగ రసీదులు ఇవ్వడం జరిగిందని ప్రజలు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న కమిషనర్ ఫణికుమార్ గతంలోనే ఆయనను ఉద్యోగం తొలగించడం జరిగిందని తెలిపారు. అల్లూరు పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ నార్తు మోపూరు చేరుకుని ఇంటి పన్నులు వసూలు చేసిన దొంగ రసీదులను సేకరించి అల్లూరు ఎస్ఐ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిందని సెక్రటరీ తెలిపారు. ఇంటి పన్ను వసూలులో మోసపోయిన ఇంటి యాజమానులు న్యాయాలని కోరుతున్నారు.

## తల్లికి వందనం పథకం పై అసత్య ప్రచారాలు చేయడం సరికాదు



**సీతారామపురం జులై 12 ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లికి వందనంపథకంపై అసత్య ప్రచారాలు చేస్తు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న ప్రముఖ పత్రిక తప్పుడు కథనాలు ఇప్పటికైనా మానుకోవాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ హెచ్చరించా రు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యలయం ఆవరణంలో ఆయన విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు తల్లికి వందనం అనే పథకంపై విధివిధానాలు పూర్తి స్థాయిలో వెలువడకముందే ఓ దినపత్రిక అసత్య కథనాలు వెలువరించి ప్రజల్ని తప్పుదోవ పట్టించడం సిగ్గు చేటు అని విమర్శించారు. గత 5 సంవత్సరాల పాలనలో అభివృద్దిని పక్కన పెట్టి సంక్షేమం అనే సాకు చూపుతు తప్పుడు కథనాలు కల్పితాలు వ్రాసి వైసిపి 11 సీట్లకే పరిమితమైందని టిడిపి ప్రభుత్వం ఏర్పడి నెల రోజుల వ్యవధిలోనే పెన్షన్ పెంపు, ఉచిత ఇసుక, మెగా డిఎస్‌సి వంటి పథకాలను కార్యక్రమాలు ప్రవేశపెడితే అధి కనిపించలేదా అని ఆయనప్రశ్నించారు. తప్పుడు కథనాలు వ్రాస్తున్న ఆ దినపత్రికకు రోజులు దగ్గరపడ్డాయని ఆయన హెచ్చరించారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ 6 పథకాలను క్రమీణ ప్రవేశపెట్టి ప్రజలలో టిడిపి ప్రభుత్వం మరింత ఆదరణ పొందుతుందని త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం సౌకర్యం కల్పించి టిడిపి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనే విధంగా తెచ్చుకుటుందని అన్నారు. ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారలను ఆ పత్రికను ప్రజలు విశ్వసించరని అన్నారు. సింగారెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి శేఖర్, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి రఘురామ య్య, దళితనాయకులు కాశీపోగు రాజేష్, కొడవటి కంటి కిరణ్, కన్నా, పాల్గొన్నారు.

## పశుగ్రాస వారోత్సవాల ద్వారా రైతులకు అవగాహన



**సీతారామపురం జులై 12 ప్రభాతవార్త** మండలంలో పశుగ్రాస వారోత్సవాలు జులై 7 నుండి 14 వరకు జరుగుతున్నా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సీతారామపురం మండలం పబ్బులేటిపల్లి రైతు సేవా కేంద్రం నందు ఈ కార్యక్రమం జరిగింది. పశుపోషకులకు పశువుల ఆరోగ్యంలో పోషణ యొక్క ప్రాముఖ్యతను మన ప్రాంతంలో పశువుల మేతకు లభ్యమైయ్యే వివిధ రకాల గడ్డి జాతులు పశువులకు జీవాలకు పోషణలో వాటి ఆవశ్యకతను గురించి సీతారామపురం పశువైద్యశాల పశువైద్యాధికారి డాక్టర్ వి.అనూషా వివరించారు. ఎండుగడ్డి మరియు పచ్చిగడ్డి కాకుండా ఖనిజ లబణ మిశ్రమం తవ్వుడు వంటి పదార్ధాల ఉపయోగాలు తెలియజేశారు. అధికపాల దిగుబడి మరియు పాలలో వెన్న శాతం వృద్ధి చెందుటకు పోషణలోని మెళుకువలు అధికారులు వివరించారు. రైతులకు ప్రభుత్వం వారు సబ్సిడిపై అందించే గడ్డి విత్తనాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రైతులకు ఖనిజలవణ మిశ్రం మరియు బి కాంప్లెక్స్ టానిక్ అందజేశారు. ఈకార్యక్రమంలో పబ్బులేటిపల్లి సర్పంచ్ ఆదెయ్య, రైతు సేవాల కేంద్రం సిబ్బంది మహేశ్వరీ, గౌస్ నరేష్, పాల్గొన్నారు.

## మీరైనా పెన్షన్ ఇప్పించడమ్మా !



బుచ్చి జులై 12 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం చల్లాయపాళెం గామ పంచాయితీకి చెందిన కత్తి పెంచలయ్య గత ప్రభుత్వం హయాంలో తనకు పెన్షన్ రాలేదని మీరైనా ఇప్పించడని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి విన్నవించుకున్నారు. గిరిజనుడైన కత్తి పెంచయ్య విషయాన్ని గ్రామానికి చెందిన నాయకుడు దండు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకి విన్నవించగా ఆమె సానుకూలంగా స్పందించారు.

## ఇరిగేషన్ కాలువలు ఆక్రమించారంటు ఫిర్యాదు



బుచ్చి జులై 12 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్ణంలోని కృష్ణాహాల్ సమీపంలో వేస్తున్న లేవుట్‌లో ఇరిగేషన్ స్థలాన్ని కబ్జా చేశారని జిల్లా బిజెపి అధికారప్రతినిది గంజం పెంచలప్రసాద్ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుమారు 66 అడుగులు వున్న కాలువను 3 అడుగులకు కుదించారని ఆయన ఫిర్యాదు పేర్కున్నారు. జిల్లా కలెక్టర్‌కి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈవిషయంపై కోవూరు ఇరిగేషన్ ఏఇ కాలువను పరిశీలించారు. విచారణన జరిపిస్తామని హామి ఇచ్చారు ఈకార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

## అన్న క్యాంటిన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య



కావలి, జులై 12 ప్రభాతవార్త పేదల ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్న క్యాంటిన్లకు మళ్లీ మహర్దశ కల్పించబోతున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దార్ నగేష్‌లతో కలిసి అన్న క్యాంటిన్ భవనాన్ని ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 30వ తేది లోపు కావలిలో అన్న క్యాంటిన్‌ను తిరిగి ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కావలిలో ఎక్కువగా కార్మికులు, శ్రామికులు వుండే ఒంగోలు బస్టాండ్ సెంటర్ లేదా పెద్దపవని బస్టాండ్ సెంటర్‌లలో మరొక అన్న క్యాంటిన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పేదల ఆకలి తీర్చాలని అన్న ఎన్టీఆర్ పేరు మీద ప్రారంభించిన అన్న క్యాంటిన్‌లను జగన్‌రెడ్డి మూసివేసి పేదల కడుపులు కొట్టారని దుయ్యబట్టారు. సెప్టెంబరు 30వ తేది లోపు రాష్ట్రంలోని అన్ని అన్న క్యాంటిన్లు తెరిచి పేదల ఆకలి తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, మున్సిపల్ డిఇ సాయిరాం, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే కార్యాలయాల ఎదుట మజ్దూర్ యూనియన్ నిరసనలు




**బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే కార్యాలయాల ఎదుట శుక్రవారం మజ్దూర్ యూనియన్ బిట్రగుంట శాఖ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. డివిజన్ కమిటీ పిలుపు మేరకు బిట్రగుంట మజ్దూర్ యూనియన్ బ్రాంచి చైర్మన్ మద్దిబోయిన వెంకట శేఖర్ ఆధ్వర్యంలో నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలు పిడబ్ల్యుఐ, సిఎన్‌డబ్ల్యు, క్రూలాబీ కార్యాలయాల ఎదుట జరిగాయి. బిట్రగుంట మజ్దూర్ యూనియన్ బ్రాంచికార్యదర్శి సి.హెచ్.వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు కౌలు కార్డులపై గ్రామసభలు



**బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శుక్రవారం బోగోలు 1,జక్కేపల్లిగూడూరు, నాగులవరం గ్రామాలలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులకు కౌలు కార్డులు జారీ చేసే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి వ్యవసాయ శాఖ సంచాలకులు సి.హెచ్.నాగరాజు, వ్యవసాయాధికారిణి ఎస్.విజయలక్ష్మి, తహశీల్దార్ రత్నంలు కౌలు కార్డుల వల్ల రైతులకు ఉపయోగాలు, పొందే విధానంపై అవగాహన కలిగించారు. ఆయా గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఉప్పాల మాచర్ల, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, విఆర్వోలు, గ్రామ వ్యవసాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించండి

**బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గత మూడు రోజుల నుండి పలుమార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## డయేరియా పై అవగాహన



**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త – వైద్యం** నగరంలోని కంసాలి వీధి కుక్కల గుంట తదితర పిహెచ్‌సిలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ దయ్యారి వ్యాధిపై స్థానికులకు అవగాహన శుక్రవారం క్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ఇళ్ళ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరిబొండాలు, పూలకుండీలు, రిఫ్రిజురేటర్స్ లలో నీటి నిల్వ లు తొలగించాలన్నారు. జిల్లా మలేరియా అధికారిణి ఈ హుస్సేనమ్మ మాట్లాడుతూ పగటి పూట తిరిగే టైగర్ దోమల కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ తెరలు వాడాలన్నారు. స్వచ్ఛమైన నీటిని తాగాలన్నారు. శుక్రవారంని ఫ్రైడేగా ఉపయోగించాలన్నారు. గొట్లల్లో గుంటల్లో నీటిని నిల్వ ఉంచకూడదని తెలియజేశారు. తద్వారా డయేరియాని అరికట్టవచ్చన్నారు. సిహెచ్ నవీన్ కృష్ణ, డివివి సాగర్, మలేరియా సిబ్బంది ఆర్ఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ వితరణ



**వరికుంటపాడు, జూలై 12, ప్రభాతవార్త :** స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలకు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ సూచన మేరకు టీడీపీ సీనియర్ నాయకులు ,పారిశ్రామిక వేత్త యర్రా చిన్న బ్రహ్మయ్య సహకారంతో 16 వేల రూపాయలు విలువ చేసే జెరాక్స్ విత్ ప్రింటర్ ను పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి మాగంటి మాలకొండయ్య (ఎంఎంకె) ,జనసేన మండల కన్వీనర్ పఠాన్ నాయబ్ రసూల్ లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వీరభద్రయ్య,ఎంఈఓ-2 రమణయ్య ల కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి మాగంటి మాలకొండయ్య మాట్లాడుతూ ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ చూపిన సేవా మార్గంలోనే తెలుగుదేశం పార్టీ నేతలు,కార్యకర్తలు ముందుకు సాగుతున్నారని అన్నారు. పాఠశాలకు ప్రింటర్ అవసరం అని తెలిసిన వెంటనే టీడీపీ సీనియర్ నాయకులు యర్రా చిన్న బ్రహ్మయ్య ముందుకు వచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమములో పాఠశాల సిబ్బంది పోలుబోయిన ఉప్పు కొండయ్య, నేతలు చల్లకొలుసు కొండయ్య,అజయ్,మదన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేపే సోమశిలకు ముగ్గురు మంత్రుల రాక

**అనంతసాగరం, జులై12, ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ ఆహ్వానం మేరకు జిల్లా వరప్రసాదిని అయిన సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సోమశిలను సందర్శించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత తెలిపారు. ఆదివారం ఉదయం సోమశిల జలాశయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణతో కలసి మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలిం చనున్నారు. అనంతరం సోమేశ్వరాలయం , కండలేరు జలాశయాల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను మంత్రులు ఆనం , పొంగూరు జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్ళి ప్రాధమికంగా చేపట్టాల్సిన పనులనుమంత్రికి వివరిస్తారన్నారు. అనంతరం కండలేరు జలాశయ అతిథిభవనంలో మంత్రులు జలవనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిచనున్నారు. ప్రధానంగా సోమశిల ఆఫ్రాన్, రక్షణగోడ నిర్మాణ పనులు, గేట్ల మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేలా మంత్రులు జలవనరుల శాఖామంత్రికి వివరించనున్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నేడు 5 గంటల పాటు విద్యుత్ కోత



కోవూరు జూలై 12 ప్రభాతవార్త : కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు రూరల్, కోవూరు టౌన్, ఇనమడుగు ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ సతీష్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఎస్‌లోని 132 కేవీలో కూడా మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా పై సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు అవగాహన చేసుకుని సహకరించాలన్నారు.

## ఎంఆర్‌సి పనితీరును మెచ్చుకున్న స్టేట్ అబ్జర్వర్



**జలదంకి, జులై12, ప్రభాతవార్త:** జలదంకి విద్యావనరుల కేంద్రపనీతీరు భేషుగ్గావుందని విద్యాశాఖ రాష్ట్ర పర్యావేక్షణాదికారి శారదాకుమారికితాబిచ్చారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయాన్ని శుప్రరారం ఆమె ఆకస్మిక తనిఖీచేశారు. ఈసందర్భంగ స్థాక్ గదిని పరిశీలించారు. స్టూడెంట్స్ కిట్స్ కు సంబందించిన వివరాలను కూలంకుషంగ తనిఖీచేసి వివరాలు విద్యాశాకాదికారులను శ్రీధర్.సిహెచ్ నాగేశ్వరరావులను అడిగి తెలు సుకు న్నారు..మండలంలో మొత్తం ఎన్ని పాఠశాలలు వున్నాయి. జిల్లాపరిషత్, ప్రాదమిక, ప్రాదమికోన్నతలు ఎన్ని, విద్యార్దినీ, విద్యార్దుల సంఖ్యప్రభుత్వంనుంచి ఎంత మేరా మెటీరియల్ వచ్చింది స్టాక్‌ఎంత, మిగులు, పంపిణి సక్రమంగ జరిగిందా లేద వివరాలను ఆరాతీశారు. అనంతరంజిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలను సందర్శించారు. పదవతరగతి విద్యార్దులతో మాట్లాడి సమదుస్తులు అందరికి అందియా, సమస్యలు ఏమైనావున్నాయా అని ప్రశ్నించింది. ఇప్పటివరకు ఏఏసబ్జెక్టులలో పోర్షన్ ఎంతపూర్తయింది. మాస్టార్లు బాగా బోదిస్తు న్నారా, అవగతం ఎంతమేరావంటివి ఆరాతీశారు. గణితం, బౌతికశాస్త్రం, తదితర సబ్జెక్టులలో ప్రశ్నలు సందించి సమాదానాలు రాబట్టింది. పిల్లల స్పందన, చురుకుదనాన్ని ఆమె మెచ్చుకున్నారు. అనంతరం పాఠశాల ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇంప్రూమెంటు పనులను తనిఖీచేశారు. వివరాలను ప్రధానోపాద్యాయుడు కొండారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సంతృప్తి వ్యక్తంచేశారు. ఆమె వెంట సిఎంఒ డిస్ట్రిక్ అదికారి కె పెంచలయ్య వున్నారు.

## కౌలు రైతు కార్డు వలన అనేక ఉపయోగాలు



కోవూరు జూలై 12 ప్రభాతవార్త : పొలాలను కౌలుకు తీసుకుని సాగు చేసే రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డులను పొందాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో కౌలుదారు రైతు కార్డులపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసే కౌలు దారులు తప్పనిసరిగా ఈ కార్డులు పొందడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. రైతులకు సంబంధించి సబ్సిడీ విత్తనాలు బ్యాంకుల నుంచి రుణాలు సైతం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి ఏమైనా పంట నష్టం జరిగితే ఈ కార్డు ఉండడం వలన వారు పంట నష్టం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులంతా తప్పనిసరిగా ఈ కార్డులు పొందాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి కౌలు రైతు కార్డుల వలన ఏయే ఉపయోగాలు ఉన్నాయో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు ఇన్‌చార్జి గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## గంగమ్మ గుడి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో నెహ్రూ బాబు



**ఉదయగిరి, జులై 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని సర్వే నెంబర్ 42/1 లో గల గంగమ్మ గుడి వివాద స్థలంగా మారింది. ఈ సందర్భంగా తాసిల్దార్ నెహ్రూ బాబు మాట్లాడుతూ టూరిజం శాఖకు కేటాయించిన స్థలంలో స్థలం ఆక్రమించి ఉదయగిరికి చెందిన కొందరు వ్యక్తులు గంగమ్మ గుడిని నిర్మించారని తమ స్థలం ఆక్రమణకు గురైందని టూరిజం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల ను అనుసరించి ఆర్డిఓ మధులత సూచనల మేరకు శుక్రవారం సాయంత్రం విఆర్ఓ వెంకటరమణ మండల సర్వేర్ తో కలిసి స్థలంలో పర్యటించినట్లు ఆయన తెలిపారు. తాము పూర్వం అనేక సంవత్సరాల నుండి గంగమ్మను దేవతగా కొలుస్తూ గుడి కట్టుకొని పూజలు నిర్వహిస్తున్నామని తమ ఆచారాలను సంప్రదాయాలను అధికారులు గౌరవించి తమకు న్యాం చేయవలసిందిగా కమిటీ సభ్యులు కోరారని ఆయన తెలిపారు. టూరిజం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమిటీ సభ్యులు ఇచ్చిన వివరణ మేరకు నివేదిక రూపొందించి ఉన్నత అధికారులకు అందజేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. స్థలాలను ఆక్రమించి ఎవరు కూడా తమ ఇష్టానుసారంగా ప్రవర్తించుకూడదని అలాంటి సమస్య ఏదైనా ఉంటే రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకరావాలని ఆయన అన్నారు. నివేదిక అనంతరం అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని తాసిల్దార్ నెహ్రూ బాబు తెలిపారు.

## దగదర్తికి ఎయిర్‌పోర్టు ఖాయమని చంద్రబాబు ప్రకటనపై ప్రజల్లో ఆనందం



దగదర్తి, జులై 12 ప్రభాతవార్త దగదర్తి మండలానికి ఎయిర్‌పోర్టు వస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. 2019 సంవత్సరంలో చంద్రబా బునాయుడు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎయిర్‌పోర్టు నిర్మాణం పక్కనపడేసిన విషయం తెలిసిందే. తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతో మండల ప్రజల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపధ్యంలో దగదర్తి మండలంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయడం ఖాయమని చంద్రబాబునాయుడు చెప్పడంతో ప్రజల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. అంతేకాకుండా ఎయిర్‌పోర్టు పూర్తయితే పరిశ్రమలు కూడా వస్తాయని దీని వల్ల యువకులకు ఉపాధి కలుగుతుందని ప్రజలు చెబుతున్నారు. తమ పిల్లలు ఎక్కడికి పోకుండా తమ కళ్ల ముందే వుండి ఉద్యోగాలు చేసుకుంటారని తెలిపారు. ఎయిర్‌పోర్టు వల్ల దగదర్తి రూపురేఖలే మారుతాయని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో దగదర్తి మండలంలో ఎయిర్‌పోర్టు వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో కట్టిపల్లి శ్రావణ్‌కుమార్‌కు 2వ ర్యాంక్



బిట్రగుంట, జులై 12 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయి 2వ ర్యాంక్ బోగోలు మండలం ఎస్వీపాళెం మాజీ సర్పంచ్, మాజీ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబర్ కట్టిపల్లి భవాని సింహాద్రిల కుమారుడు కట్టిపల్లి శ్రావణ్‌కుమార్ కైవసం చేసుకున్నాడు. శ్రావణ్‌కుమార్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సూరత్‌కల్‌లో కెమికల్ ఇంజనీరింగ్‌లో బిటెక్, యంటెక్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ యూనివర్శిటీ స్కాలర్‌గా వుంటూ సివిల్స్ లో ర్యాంక్ సంపాదించడమే ధ్యేయమని తెలిపారు.

## డిజిటల్ అసిస్టెంట్లను జూనియర్ అసిస్టెంట్లుగా గుర్తించాలి



**వింజమూరు, జులై12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లను ప్రభుత్వం చేపట్టేబోయే సచివాలయ నవీకరణలో భాగంగా జూనియర్ అసిస్టెంట్లుగా గుర్తించి ఉద్యోగ నియామకాలు చేయాలని ఎపిఎన్‌పిజిఎస్ఎన్ అసోసియేషన్ అధ్యక్షులు వెలుగోటి మధు శుక్రవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వింజమూరు, కలిగిరి మండలాల సచివాలయ ఉద్యోగులతో కలసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరిలో సమగ్ర యాజమాన్యంపై శిక్షణ



**కొడవలూరు జూలై 12 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, వెంకన్నపురం గ్రామంలో శుక్రవారం రైతులకు ఆత్మవారి సౌజన్యంతో వరిలో సమగ్ర యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అదికారి గీతా కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడనందున పొలంలోని నేల జీవం కోల్పోయి క్రమేణా పంట ఉత్పాదక శక్తి క్షీణిస్తుందని అన్నారు. దీని కారణంగా క్రమేపి రసాయనిక ఎరువుల మోతాదు పెంచవలసి వస్తుందన్నారు. కాలక్రమేణా సూక్ష్మపోషకాల లోపాలు అధికమౌతుందని తెలిపారు. దీని వలన రైతులకు ఖర్చు ఎక్కువుతుందని తెలియజేశారు. రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు ముఖ్యంగా పంటలు వేయని సమయంలో చేయించుకోవాలని కోరారు. తద్వారా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడకుంటే అధిక దిగుబడులు సాధించి రైతు ఖర్చు తగ్గించుకోవచ్చునని పేర్కొన్నారు. నెల్లూరులోని నియంత్రణ ప్రయోగశాలలో మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలో లభించే జీవన ఎరువులు వాడకాని, రసాయన ఎరువుల మోతాదు 25 శాతం తగ్గించుకోవాలని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞా కేంద్రం, శాస్త్రవేత్త (సేద్య విభాగం) డాక్టర్ కిరణ్ కుమార్‌రెడి మాట్లాడుతూ సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా సూక్ష్మ పోషకాల ప్రముఖ్యతను వివరిస్తూ రసాయన ఎరువుల వాడకం వల్ల జరిగే అనర్ధాలను తెలియజేశారు. ప్రస్తుతం నత్రజని, భాస్వరం ఎరువులవైపు మొగ్గు చూపుతున్నారని, పొటాష్ ఎరువులకు అంత ప్రధాన్యతను ఇవ్వటం లేదన్నారు. దీని వలన ఎరువుల వాడకంలో సమతుల్యత లోపించి దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. నత్రజని మోతాదు తగ్గించి పొటాష్ ఎరువును ఎకరాకు26 కిలోల వరకు వాడటం వల్ల దిగుబడులు ఆశించిన మేరకు పొందేందుకు అవకాశం ఉనందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లక్ష్మి మాట్లాడుతూ పంట హక్కు పత్రం కౌవులుదారులకు అవగాహన కలిపించారు. స్థానిక నాయకులు అజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాల సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా కోవూరు పరిధిలోని రైతులకు సబ్సిడీ మీద జొన్నగడ్డి, మొక్కజొన్న గడ్డి పశుగ్రాస విత్తనాలను పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో పాల ఉత్పత్తికి ఇటువంటి మేలుజాతి పశుగ్రాసాన్ని వాడడం వలన ఉత్పత్తి ఘననీయంగా పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విత్తనాలను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పశు రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సజ్జాద్ అహ్మద్, రైతులతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాలకు సంబంధించిన పశు సహాయకులు కూడా ఉన్నారు.

## దొడ్డంరెడ్డి పరామర్శ



కోవూరు జూలై 12 ప్రభాతవార్త : కోవూరు మండల జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత భర్త వైసీపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కె. ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ మేరకు శుక్రవారం ఆయనను వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నిరంజన్‌బాబురెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్. మండల వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కేతా మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన అవసరం



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు కొత్త టెక్నాలజీపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాలలో అధ్యాపకులు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక రంగంలో వస్తున్న ఈ మార్పులను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని తద్వారా విద్యార్థులకు బోధన కల్పించాలన్నారు. తమ కళాశాలలో అధ్యాపకులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తున్నామన్నారు. అప్లికేషన్ ఆఫ్ ఐఐ ఇన్ ఇంజనీరింగ్ డిసిప్లేన్స్ అనే అంశంపై న్యూరోక్రాఫ్ట్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అధ్యాపకులకు శిక్షణ కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్. రజని, సమన్వయకర్తగా ఆర్, దీప్తి వ్యవహరించారు.

## దర్గాలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



అనుమసముద్రంపేట, జులై12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని స్థానిక ఖాజా నాయబ్‌రసూల్ వారి దర్గాలో దర్శ నార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం దర్గాలో ఉన్న యాత్రికుల ఆరోగ్య సమస్యలను దృష్టి లో పెట్టుకొని స్థానిక పిహెచ్‌సి డాక్టర్ సురే ష్‌బాబు, డాక్టర్ మంజుల ఆదేశాల మేరకు స్థానిక వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేశారు. ఈక్యాంప్‌లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచారు. ప్రస్తు తం డయేరియా ప్రబలుతున్నందున వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి భక్తులు వస్తున్నందున వారికి ఎలాంటి అనారోగ్యసమస్యలు తలెత్తకుండా తమ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని ఎఎన్‌ఎంలు షర్మిల, రమణమ్మలు తెలిపారు. ఈ శిబిరంలో మందులు, టానిక్‌లు అందజేయడంతోపాటు బిపి, జ్వరం తదితర పరిక్షలు కూడా నిర్వహజస్తామన్నారు. ఈక్యాంప్‌ను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అద్భుత ఫలితాలు సాధిస్తున్న బిసి హాస్టల్ బాలికలు

### ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త** ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలలో బిసి వసతిగృహం బాలికలు 95 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని బిసి బాలికల వసతిగృహాన్ని పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ సంవత్సరం జరిగిన పదోతరగతి ఫలితాల అనంతరం రేవూరులో 4 గురు బాలికలు, సంగంలో ఒక్క బాలిక, ఆత్మకూరు హాస్టల్ నుండి 4 గురు బాలికలు త్రిపుల్ఐటిలో సీటు సాధించారని ఆమె తెలిపారు. డైరక్టర్ చంద్రశేఖర్‌రాజు ఆదేసానుసారం సాదిద్దాం 100 మార్కులు కార్యక్రమం ద్వారా డిబిసి వెంకటయ్య సూచనలు మేరకు మంచి ఫలితాలు సాదించడం జరిగిందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో బిసి కాలేజి హాస్టల్ అంబేద్కర్‌నగర్‌లోని భవనంలోకి మార్చడంతో ఈ సంవత్సరం పిల్లలు పెరిగారని ఆమె తెలిపారు. అలాగే బిసి బాలికల వసతిగృహానికి సంబందించి బిల్డింగ్ కూడా మార్చడంతో విద్యార్డుల సంఖ్య పెరిగిందని సంక్షేమాధికారిణిలు కామేశ్వరమ్మ, లక్ష్మీలను ఆమె అభినందించారు. ఆత్మకూరు డివిజన్ ఫరిదిలో 155 మంది పదోతరగతి పరీక్షలు వ్రాస్తే 54 మందికి 5 వందలకు పైగా మార్కులు వచ్చాయని, 19 మందికి 550 మార్కులు పైన వచ్చాయని ఆమె తెలిపారు. ఆత్మకూరు బాలికల హాస్టల్‌కు చెందిన విద్యార్థిని సలీమాహారీయాకి 586 మార్కులు రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం విద్యార్డులకు అన్ని వసతులు ఏర్పా టు చేస్తుందని, తల్లిదండ్రులు పిల్లల్ని చదువు మద్యలో ఆపకుండా హాస్టల్స్‌లో చేరిస్తే వారి భవిష్యత్తు బాగుపడుతుందని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సంక్షేమాధికారి రమణయ్య, లక్ష్మీ, కామేశ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## రోప్ పోటీలకు 60 మంది క్రీడాకారులు ఎంపిక



**కావలి రూరల్, జులై 12 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు సబ్ జూనియర్ జంప్ రోప్ పోటీలకు 60 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ఈ అసోసియేషన్ సెక్రటరీ జి.మురళి తెలిపారు. బోగోలు, కావలి ముసునూరు, కావలి రూరల్ మండలం రుద్రకోట, కొత్తసత్రం, వింజమూరు, కలిగిరి తదితర ప్రాంతాల నుండి ఎంపికలలో పాల్గొన్నారని తెలిపారు. వీరంతా ఈ నెల 27,28 తేదిలలో నంద్యాలలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు, పిడిలు చిరంజీవి, శివకుమార్‌రెడ్డి, చంద్రిక, అలవెన్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనతాపేట పోస్ట్‌మాస్టర్‌కు అత్యుత్తమ పురస్కారం



**కావలి రూరల్, జులై 12 ప్రభాతవార్త** విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకుగాను కావలి జనతాపేట సబ్ పోస్ట్‌మాస్టర్ రామిశెట్టి వెంకట విజయలక్ష్మికి శుక్రవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన్‌లో పోస్ట్‌మాస్టర్ జనరల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విజయలక్ష్మి కావలి జనతాపేట పోస్టాఫీసులో అత్యుత్తమ సేవలందించినందుకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి పురస్కారాలు అందుకోవడం చాలా సంతోషంగా వుందని తెలిపారు.

## ఎమ్మెల్యేకు అభివృద్ధి పనుల గురించి వివరిస్తున్న కార్యదర్శి



**వింజమూరు, జులై12, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ అభివృద్ధి పనుల గురించి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో చర్చించారు. గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహం వద్దనుండి చాకలికొండ పొలాల మీదుగా కొత్తపేట ఎస్సీ కాలనీ వరకు కనెక్టివిటీ అనుసంధానమైన రోడ్డు పనులు , చాకలికొండ పెట్రోల్ బంక్ నుండి ఎస్సీ కాలనీ వరకు , ఎస్సీ కాలనీ నుండి గొట్టిగుండాల గ్రామానికి వెళ్ళేందుకు అనుసంధానమైన రోడ్డు , బత్తినవారిపల్లి నుండి ఎన్‌టిఆర్ విగ్రహం వద్దనుండి ఊటుకూరు పంచాయతీ తక్కెళ్ళపాడు వరకు రోడ్డు అనుసంధానం, గ్రామంలోని సిసి రోడ్ల నిర్మాణం , తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన పనులను ఎమ్మెల్యేకు శ్రీనివాసులు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధిలో ప్రాధాన్యత పనులకు మొదటిస్థానం కల్పించి ప్రజా సమస్యలను తీర్చాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు రైతుల కార్డులపై అవగాహణ



**సైదాపురం, జులై 12, ప్రభాతవార్త** స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో టి.ప్రవీణ్‌కుమార్ వీఆర్వోలకు వ్యవసాయశాఖ సహాయకులకు సీసీఆర్సీ(కౌలు రైతుల కార్డు)కార్డులపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న కౌలు రైతులందరికి సీసీఆర్సీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సీసీఆర్సీ కార్డులు పొందిన రైతులకు బ్యాంకు లోన్లు, అన్నదాత సుఖీభవ పథకం, క్రాఫ్ ఇన్సురెన్స్‌లు పొందవచ్చని తెలిపారు. మండలంలో 892 మంది రైతులకు సీసీఆర్సీ కార్డుల ద్వారా బ్యాంకు లోన్లు పొందవచ్చని ఈ అవకాశం కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీఆర్వో, వ్యవసాయ సహాయకులు గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి ప్రతి రైతుకు సీసీఆర్సీ కార్డులు పొందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ అనురాధ, మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి, వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు విద్యార్ధులకు యూనిఫామ్‌లు అందజేసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 12 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 16వ వార్డు ముసునూరు ఎస్టీ కాలనీలోని మండల ప్రజాపరిషత్ ప్రాధమిక పాఠశాల విద్యార్ధులకు శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి యూనిఫామ్‌లు అందజేశారు. కాలనీవాసులు కష్టాలు తెలిసిన స్థానిక టిడిపి నాయకులు యూనిఫామ్ కుట్టించి ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కావ్యతో పాటు పాఠశాలను పరిశీలించిన కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి పాఠశాలకు అవసరమైన బెంచిలు, నాలుగు ఫ్యాన్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రేణులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మీ ప్రాంతంలోని పాఠశాలలను సందర్శించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. సమస్యలు పెద్దవైతే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. గిరిజనులకు ఎన్నో ప్రభుత్వ పథకాలు వున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిడ్డలను బాగా చదివించాలన్నారు. ప్రభుత్వ అండదండలు వుంటాయన్నారు. గిరిజనులు కష్టపడుతున్నారన్నారు. మీ పిల్లలు కష్టపడకుండా వుండాలంటే బాగా చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. మీ కాలనీ పక్కనే వున్నా మీకు ఏ కష్టం వచ్చినా మా ఇంటికి వస్తే సహాయం చేస్తానని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి కావలి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా బ్యాగులు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మండల విద్యాశాఖాధికారులు గోవిందయ్య, వెంకట సుబ్బయ్య, డిఎస్పీ వెంకట రమణ, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు గౌడ్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, ఏగూరు చంద్రశేఖర్, ఇగుటూరి మాల్యాద్రి, మోర్ల శివకుమార్‌గౌడ్, తాతా వెంకట కృష్ణగౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థికి అభినందనలు



**వరికుంటపాడు, జూలై 12, ప్రభాతవార్త :** పదవతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా ప్రఖ్యాత ఇడుపులపాయ త్రిపుల్ ఐటికి వరికుంటపాడు ఉన్నత పాఠశాల కు చెందిన తారక్.తనుష్ రాజును శుక్రవారం ప్రధానోపాధ్యాయులు డి.వీరభద్రయ్య అభినందించారు. ఆ విద్యార్ధునికి మిఠాయిలు తినిపించి పాఠశాల తరుపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.వీరభద్రయ్య మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి లో ప్రతిభ చూపారనీ, అలాగే తారక్. తనుష్ రాజు అను విద్యార్థి ఇడుపులపాయ ఆర్‌కె వ్యాలి త్రిపుల్ ఐటి లో సీటు ను సాధించడం చాలా సంతోషదాయకం అన్నారు. తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థి తారక్.సంతోష్ రాజు జీవితంలో ఉన్నత స్థానం సాధించాలనీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమములో సిబ్బంది పోలుబోయిన ఉప్పు కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాల అభివృద్దికి దొడ్ల కుటుంబం సహకారం అభినందనీయం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని సామాజికి ఆరోగ్యకేంద్రంలో దొడ్ల రుక్మిణిమ్మ, వరదారెడ్డి ట్రస్టు , దొడ్ల పార్ధసారదిరెడ్డి, లలితమ్మ ట్రస్టు దాతృత్వంతో దొడ్ల కోదండరామిరెడ్డి సహకారంతో స్కానింగ్ మిషన్ ఇవ్వడం అభినందనీయమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దొడ్ల వారి కుటుంబాన్ని ప్రశంసించారు. అలాగే సామాజిక ఆరోగ్యకేంద్రాంలోని ఫిజియోదెరపి సెంటర్‌కి ఎక్స్లెజ్ సైకిల్, స్కీన్‌ను దొడ్ల కోదండరామిరెడ్డి సొంత నిధులతో బహుకరించడం ఆనందంగా ఆమె కోదండరామిరెడ్డిని అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రభుత్వ వైద్యశాలలకు దాతల దాతృత్వం ఎంతో అవసరమని అన్నారు. వైద్యశాలల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం సామాజిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్లు, వైద్యసిబ్బంది, హాస్పటల్ భవనం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుచ్చి హాస్పటల్ అభివృద్ధికి పూర్తి స్దాయిలో సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్లను హాస్పటల్‌కి వస్తున్న ఓపి వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యసిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో భాగంగా వైద్యశాలలో పెనుబల్లి గ్రామానికి చెందిన పాదర్తి సుబ్బరత్నమ్మ అనే గర్భిణి స్త్రీకి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయాలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బాగంగా ఆమె అన్నాక్యాంటనికి స్దలం పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న మున్సిఫల్ భవన నిర్మాణం చూసి వెంటనే క్వాలిటి కంట్రోల్ అధికారుల ను పరిశీలించమని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ రాజేశ్వరీ, కమీషనర్ రమణబాబు ,మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులురెడ్డి, 16 వవార్డు ఇన్‌చార్జి వల్లపు దశరద్‌కుమార్ వింజం రామానాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ళ వైష్ణవి, దాత దొడ్ల కోదండరామిరెడ్డి, జూగుంట పురుషోత్తమ్, మైనార్టీనాయకులు బచ్చాభాయి, కావలి వెంకటేశ్వర్లు, బండ్ల కొండయ్య, వల్లూరు శ్రీనివాసులు, చెంబేటి ప్రసాద్, చెంబేటి ప్రసాద్, గుబ్బా సురేష్, మౌళి, వింజం మహేష్‌నాయుడు, కత్తిమహేష్, గుబ్బా సత్యం, ఆర్‌కె రవి, సాయి, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్ ,బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్, కాసా శ్రీనివాసులు, జనసేననాయకులు మాదవ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## విశ్వసాయి ఎస్ఆర్‌కే పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు



**నెల్లూరు, జులై12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక మాగుంట లేఅవుట్‌లో గల విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కే పాఠశాలలో శుక్రవారం విద్యార్ధులకు స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘురామ్ మాట్లాడుతు విద్యార్ధులకు విద్యార్ధిశ దశనుండే రాజకీయాలపై అవగాహన అవసరమన్నారు. ప్రజా స్వామ్య పద్దతులపై వారికి పూర్తి స్ధాయి పట్టు ఉండాలని పేర్కొన్నారు. సిఎల్, ఎస్‌పిఎల్ తదితర వారిని ఎన్నుకోవటం, ఓటు హక్కు వినియోగించుకోవటం వంటి వాటిపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్ధల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, డైరెక్టర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి కి రేవూరు ఉన్నతపాఠశాల విద్యార్ధులు ఎంపిక



**అనంతసాగరం, జులై12, ప్రభాతవార్త :** మండలంలోని రేవూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎస్ఎస్‌సి 2023-24నందు ఐఐఐటి కి పి.దివ్య, బి.శృతి, వి.చందు, ఎం.విష్ణుతేజ, ఆర్ సాయిలక్ష్మిలు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లంపాటి వెంకటేశ్వరరెడ్డి, బిసి బాలికల వసతిగ ృహ సంక్షేమాధికారి మల్లీశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

## ట్రిబుల్ ఐటికి ఎంపికైన మోడల్‌స్కూల్ విద్యార్ధులు



**మర్రిపాడు, జులై12, ప్రభాతవార్త :** మండలంలోని నందవరం మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. గత సంవత్సరం జరిగిన 10వ తరగతి పరిక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మనోజ్ నూజివీడుకు, ముఖేష్ ఇడుపులపాయకు ఎంపికయ్యారని తెలిపారు. నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతి సంవత్సరం ట్రిపుల్‌ఐటిలో సీట్లు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్స్‌పల్ , ఉపాధ్యాయుల తీరును పలువరు అభినందించారు. ఈకార్యక్రమంలో నవందవరం మోడల్ స్కూల్ పిఎంసి కమిటీ చైర్‌పర్సన్ చిట్టెం రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన పొంగూరు నారాయణ క్రికెట్ టోర్నమెంట్



**నెల్లూరు, జులై12 ప్రభాతవార్త-విద్య** తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని స్ధానిక విఆర్‌సి మైదానంలో జరిగిన డాక్టర్ పొంగూరు నారాయణ క్రికెట్‌టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఫైనల్స్‌లో నవాట్ 11టీం, లగాన్ టీంలో పోటీ పడగా విజేతగా నవాట్ టీం నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయన సతీమణి పొంగూరు రమాదేవి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణహని, ఓడిన వారు రెటి ంచిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. నారాయణ పేరుమీద టోర్నమెంట్ నిర్వహించటం సంతోషంగా ఉందని, యువత క్రీడలో రాణించాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీతోపాటూ రూ.20వేల నగదు బహుమతిని, రన్నర్ టీంకు రూ.10వేల నగదు బహుమతిని, తృతీయ స్ధానంలో నిలిచిన జట్టుకు రూ.7వేల నగదు బహుమతిని ఆమె అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి విజయలక్ష్మి, తెలుగుదేశం నాయకురాలు గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



**నెల్లూరు, జులై12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక కెఎన్ఆర్ పాఠశాలలో విద్యార్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును, సమగ్రశిక్ష పిఒ ఉషారాణిలను కలిసి వన్నవించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు గత బుధవారం తాము విద్యార్థుల తల్లిదండ్రుల అభ యర్ధన మేరకు కెఎన్ఆర్ పాఠశాలలను సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకోవటం జరిగిందన్నారు. విద్యార్డులు అధికంగా ఉం డటం, అధ్యాపకులు లేకుండా ఉండటాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లామని, త్వరిత గతిన ఆ సమస్యలను పరిష్కరించి , ఉపాధ్యాయులను ఆ పాఠశాలకు కేటాయిస్ధామని హామీ ఇవ్వటం జరిగింద న్నారు. అలాగే తరగతి గదుల నిర్మాణం, గురించి సమగ్రశిక్ష అధికారిణిని కలువగా పూత పనులు తదితర వాటికి నిధులను సమీకరించి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేసే విధంగా చర్యలుతీసుకోవటం జరుగుతుందని స్పష్టంచేశారని తెలిపారు. మిగిలిన సమస్యలైన తాగునీరు, బల్లలు, తదితర వాటి పరి ష్కారానికి పాఠశాలల విద్యాశాఖ అధికారులను కలవనున్నామని, అలాగే తాము పాఠశాల గురించితెలిపిన వెంటనే స్పందించి సమస్యల సాధనకు ముందుకు వచ్చిన గామీన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ పాటశాలోని మిగిలిన సమస్యల సాధనకు తమ అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిచేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, మౌనేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల పాలిట కల్పవల్లి శ్రీ కలిగిరిమ్మ తల్లి



**కలిగిరి, జూలై12, ప్రభాతవార్త;** భక్తుల పాలిట కల్పవల్లి కోరిన వారి కోర్కెలు తీర్చే బంగారుతల్లి శ్రీ కలిగిరమ్మ తల్లి, గ్రామ దేవతగానూ, పేదల పాలిట పెన్నిదిగానూ, నిత్యదూపదీప నైవేద్యాలతో నిత్య పూజలందుకుంటున్న తల్లి కలిగిరమ్మ తల్లి తిరుణాళ్ల రేపటినుంచి(ఆదివారం) ప్రారంబమై 5రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఈ తిరుణాళను చూసేందుకు సుదూర ప్రాంతాలనుంచి భక్తులువేలాదిగా తరలివస్తారంటే అతిశయోక్తి లేదు. కలిగిరమ్మ తిరుణాళ్లకు ఓ ప్రత్యేకథ ఉందని పెద్దలు చెబుతారు. సుమారు 300సంవత్సరాల క్రితం కలిగిరి గ్రామం చిన్న పల్లెటూరు. ఆగ్రామంలో చిన్నపాటి పుట్ట ఉండేదని చెబుతుంటారు. ఎవరైనా ఎక్కడికి ప్రయాణం అయి వెళ్లాలన్నా ఇక్కడికి వచ్చి నిద్రించి వెళ్తుంటారని చెప్పేవారు. కోడెల వ్యాపారి తనతో తెచ్చుకున్న కొడెలను అక్కడ కట్టేసి పడుకుంటాడు. ఆగుడి ప్రాతంలో ఒక పుట్ట ఉండేది. ఈరైతు తెచ్చిన కోడె ఆపుట్టను చెలిగిపారెస్తుంది. నిద్రిస్తున్న రైతుకు ఓదేవత తనకు ఈప్రాంతంలో ఒక గుడిని నిర్మించమని స్వప్నంలో చెప్పిందంటారు. అనంతరం ఆరైతు వ్యాపారానికి వెళ్లగా మంచి లాభాలు రావడంతో ఉన్నంతలో ఒక గుడిని ఏర్పాటు చేశారని పెద్దలు చెబుతుంటారు. అనంతరం ఆగుడి బాగోగులు కలిగిరికి చెందిన అక్కరాజు అనేవ్యక్తి చూస్తూ ఉండేవారని ఆయన మరణానంతరం కలిగిరి, పాపన ముసిలిపాలెం, జిర్రావారిపాళెం వాసులు కలిసి చేస్తారంటారు. మరొక కథనం కూడా వాడుకలో ఉంది. కలిగిరమ్మ తల్లి పుట్టినిలు పాపన ముసిలి పాలెం, పాపన వారి కుటుం భం ఆడపడుచు అంటారు. అందుకనే మొదటి పూజకూడా పాపనవారి ఇంటినుండే మొదలౌ తుం .అమ్మవారి మొదట ఊరేగింపుకానీ, అమ్మవారికి మొదటి బండికానీ అక్కడనుండే మొదలౌతుంది. ఇక అత్తగారిల్లు జిర్రావారిపాళెం ,జిర్రావారిఇంటినుండే మొదలౌతుందని ,రెండవ బండికూడా జిర్రావారిమండి తిరిగిన తరువాతనే మిగిలిన కార్యక్రమాలు సాగుతాయి.

**5రోజులపాటు జరిగే వేడుకల్లో** మొదటిరోజు అంకురార్పణ. అదేరోజు గ్రామ పెద్దలు, ఆలయ పెద్దలు అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించి అనంతరం మేళతాళాలతో సుడిమాను తెచ్చే కార్యక్రమం చేపడతారు. రెండవ రోజు పాపన ముసిలిపాలెంలో అమ్మవారికి తిరుణాల్లు, ప్రత్యేక పూజలు, గ్రామ ఉత్సేహం జరుగుతుంది. మూడవరోజు అమ్మవారు జిర్రావారిపాలెంలో పూజలు, గ్రామ ఉత్సేహంజరుగుతాయి. నాల్గవ రోజు కలిగిరిలో ప్రత్యేకపూజలు అమ్మవారి గ్రామ ఉత్సేహం నిర్వహిస్తారు. ఇక 5వరోజు తిరుణాళ్లల్లో ఉదయం పొంగళ్ల ఏర్పాట్లు ప్రత్యేక పూజలు జరుగుతాయి. మద్యాహం 3గంటలనుండి గుడి చుట్టూ బడ్లు తిరుగుడు కార్యక్రమం ఎంతో ఆనందంగా జరుగుతుంది. ఇక చివరి ఘట్టం సుడి మాను కార్యక్రమం. ఈసుడి మాను కార్యక్రమంతో తిరుణాళ్ల ముగుస్తుంది. ఐతే సుడిమాను తిరుగుడు కార్యక్రమమే తిరుణాళ్లకు హైలెట్. గ్రామంలో ఏఆపద వచ్చినా అపద వచ్చిన వారుఅమ్మవారికి మొక్కుకుంటారు. ఆపద తీరిన వారు మేకపోతును తెచ్చి సుడి మాకు తగిలిస్తారు. గుడి ఎదురుడా ఏర్పాటు చేసిన సుడిమాను అమ్మవారి చుట్టూ మూడు ప్రదక్షిణల అనంతరం మిగిలిన వారు ఈకార్యక్రమం ఆలయ పెద్దల సమక్షంలో నిర్వహిస్తారు. ఆసమయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుడ పోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తారు. ఈకార్యక్రమ అనంతరం తిరుణాలముగిసిందంటూ ప్రకటిస్తారు. ఈ సుడిమాను కార్యక్రమం చేందుకు బక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. తిరుణాళ్ల ఐదురోజులో అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలూ నిర్వహిస్తారు.